

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

బుధవారం 13, ఆగస్టు 2025 పేజీలు - 8


## బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి ఉత్తమ్ రెడ్డి పీఎం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి.మార్కండేయ ఉపాధ్యాయులు బృందం పాఠశాలలో ఉన్న ఇబ్బందులు సమస్యలను గురించి పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. 12 తరగతి గదులు పూర్తి నిర్మాణం జరగకపోవడం, వంటగది హ్యాండ్ వాష్ ఏరియా నిర్మాణం పూర్తి కాకపోవడం, బాలురు బాలికలకు సరిపడా మరుగుదొడ్లు నిర్మాణం కాకపోవడం, వర్షాలకు పాఠశాలలో ఉన్న ఆడిటోరియం వర్షపునీరుతో నిండిపోవడం, పాఠశాల ఆట స్థలం యందు నీరు నిలవడం, నీటిని రహదారి మురుగు కాలవలో కలపడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా, పాఠశాలలో సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి కళావేదిక నిర్మాణం చేయించాలని కోరారు. సమస్యలను ఉన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రవ్యాప్తంగా రాబోయే 72 గంటల్లో అధిక వర్షపాతం కురిసే అవకాశం

- వాతావరణ శాఖ

- జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్రవ్యాప్తంగా రాబోయే 72 గంటల్లో అత్యధిక వర్షపాతం కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో భారీ వర్షాల సూచన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల అధికారులు, సిబ్బంది ప్రజలు రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగడానికి వీలు లేదని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి తక్షణమే సెలవులన్నింటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాల సందర్భంగా తక్షణ సమాచారం కోసం అన్ని జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి అక్కడి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలు తాగునీరు, వసతి, భోజనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కంట్రోల్ రూమ్ లను అప్రమత్తం చేసి 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు విపత్తు పరిస్థితులలో వారి వద్ద ఉండే విపత్తు నిర్వహణ నిధులను వినియోగించాలని, ప్రజలకు సహాయం చేయడానికి వెనకాడవద్దని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్తు అంతరాయం ఏర్పడినా, ట్రాన్స్ఫార్మర్స్, లైన్లు పని చేయకపోయినా తక్షణమే పునరుద్ధరించేలా మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తాగునీటి శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అత్యధిక వర్షపాతం కురిసేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఆయా జిల్లా కలెక్టర్లు మిగతా 3లో

## వరద లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### వరద ప్రభావానికి గురైన ఇండ్ల పరిశీలన

### వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం





తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల కారణంగా వర్షం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ప్రజల ఇబ్బందులకు గురికాకుండ సంబంధిత శాఖలు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గత రాత్రి తిరుమలగిరి మండలం, తొండ గ్రామంలో 180 మి.మి.ల ఆకస్మిక వర్షం కురవటం వల్ల గ్రామంలోని వరద ప్రభావిత లోతట్టు ప్రాంతమైన 12వ వార్డులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వలిగొండ తొర్రూరు జాతీయ రహదారి (193) తొండ గ్రామం వద్ద కమ్మం కుంట చెరువుకి వరద నీరు వెళ్లేందుకు కడుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. వరద నీరు చెరువులోకి వెళ్లేలా ఎక్కువ మిషనరిని ఉపయోగించాలని, అలాగే పర్విస్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. వరద ప్రభావానికి గురైన యల్లావుల సోమయ్య, వేల్పుగుండా యాదమ్మ, పోతరాజు వెంకన్న, బండ్ల సురేందర్ తదితరుల ఇండ్లకు వెళ్లి వరద నీటి వల్ల తడిసిన ఇంటి సామాగ్రిని పరిశీలించి మధ్యాహ్నం, సాయంత్రం భోజనం ఏర్పాటు చేస్తామని ట్యాంకర్ల ద్వారా మిగతా 3లో

## ఆర్థిక నిర్బంధంలో... గ్రామపంచాయతీలు

- కార్యదర్శుల పై 'ఆర్థిక'భారం
- పారిశుద్ధ్యం శూన్యం-అభివృద్ధికి నిధులు నిల్
- అంతా తానై గ్రామపంచాయతీని నడిపిస్తున్న కార్యదర్శులు
- పంచాయతీ అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వానికి పట్టని వైనం
- ఇలా అయితే అభివృద్ధి జరిగేది ఎట్లా......?

**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీలలో నిధులు లేక ఆర్థిక నిర్బంధంలో విలవిలలాడుతున్నాయి. సుమారు 18 నెలలుగా పంచాయతీ కార్యదర్శుల పై ఉన్నతస్థాయి అధికారులు ఆర్థిక భారాన్ని మోపడంతో పాటు అన్ని శాఖల పనులను చేపిస్తున్నారు. జిల్లాలోని 844 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శుల పై లక్ష నుండి



మిగతా 3లో

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా, మాజీ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజులహరిబాబు అన్నారు.మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 19 వార్డులో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్ర మంలో వారు పాల్గొని వార్డు ప్రజలకు వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు, వార్డు అధికారి నాగేశ్వరరావు, ఆర్‌పి విజయలక్ష్మీ, శిరీష, బాలమ్మ, పుష్పవేణి, సీత, పున్నమ్మ, నాగమణి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భారత సైన్యంలో ప్రత్యేకంగా యాదవ రెజిమెంట్‌ను ప్రకటించాలి

### ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : భారతదేశ సైన్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాదవ రెజిమెంటును ప్రకటించి యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ అన్నారు. నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేజ్ ఆంగ్ల రజ్ కలశ యాత్ర మంగళవారం దేవరకొండ నుండి బయలుదేరి గుర్రంపోడ్ మండలానికి చేరుకున్న సందర్భంగా గుర్రంపోడ్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1962వ సంవత్సరంలో రేజ్ ఆంగ్ల అనే ప్రాంతంలో ఇండియా చైనా మధ్య జరిగిన యుద్ధంలో భారత సైన్యానికి చెందిన 120 మంది యుద్ధ వీరులలో 114 మంది యాదవ వీరులు వేలాదిమంది చైనా సైనికులను హతమార్చి వీరమరణం పొందారని వారి జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం భారత దేశ సైన్యంలో ప్రత్యేకంగా యాదవ రెజిమెంట్ ను ప్రకటించాలని కోరారు.ఈ నేపథ్యంలో కలశ యాత్ర బీహార్ రాష్ట్రంలో మొదలై 9 రాష్ట్రాలు దాటి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిందని ఈ కలశ యాత్రను నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని ప్రజలు యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ కలశ యాత్ర యాదవుల ఆత్మగౌరవానికి సంబంధించినదిగా యాదవ సోదరులు భావించాలని అన్నారు. యాత్రను విజయవంతం చేసిన యాదవ సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు సుధాకర్ యాదవ్, కార్యదర్శి లొడంగి గోవర్ధన్ యాదవ్,కలశ యాత్ర కన్వీనర్ సిహెచ్ కిరణ్ కుమార్ యాదవ్, మాజీ సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్,దేవరకొండ మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య యాదవ్, యాదవ మహాసభ గుర్రంపోడు మండల అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి దోటి గణేష్ యాదవ్, పీఏ పల్లి మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, గుడిపల్లి మండల అధ్యక్షులు బూరుగు గురువయ్య యాదవ్, కే రామారావు, గుర్రంపోడ్ మండల మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, యాదవ సంఘం నాయకులు జక్కుల భాస్కర్ యాదవ్, కే.అంజయ్య యాదవ్, ఆవుల కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీల ఏర్పాటుకు అధికారులు స్పందించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో అమరుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి 73వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సన్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేకపోవడం మూలానా గ్రామాలను అధికారులు చూస్తున్నారని,రోడ్లు,డ్రైనేజీలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వార్డులలో డ్రైనేజీలు లేకపోవడంతో వర్షాకాలంతో ఇండ్లలో మురికి నీరు చేరి దోమలు పెరిగి ప్రజలు రోగాల భారిన పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వార్డులో రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటచంద్ర, నరసింహా చారి,గోపరాజు,శశికళ,కృష్ణారావు,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,అంజయ్య,గోపాలరావు,అన్నపూర్ణ, మల్లేశ్వర్వీ, దుర్గమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన యువ నాయకులు ఎస్ఐని పోలీస్ స్టేషన్ ఆవరణంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సురేష్, బోయపల్లి స్వామి, మాదగోని నరేందర్ గౌడ్, నిమ్మల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో భారీగా వరద నీరు

### తడిసి ముద్దయిన సరుకులు

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : భారీగా కురిసిన వర్షాల కారణంగా తొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో భారీగా వరద నీరు చేరడంతో కేంద్రంలో ఉన్న సరుకులు తడిసి ముద్దయ్యాయి. వెంటనే అంగన్‌వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజర్ మంగమ్మ చేరుకోని వరద నీటితో తడిసిన సరుకులను పరిశీలించారు. ఆర్ఐ సుజిత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్‌కే దక్కుతుంది



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ ఆపదలో ఉన్న వారికి సిఎం సహాయనిధి నుండి వైద్యఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా సిఎంఆర్ఎఫ్ బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికే దక్కుతుందని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా, మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజులు అన్నారు. మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పోతబత్తిని సోమయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.37,500ల విలువగల చెక్కును వారు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, బొడ్డు గోవిందరావు, ముశం సత్యనారాయణ, రచ్చ సంజీవ్‌గాంధీ, పోతబత్తిని శ్రీను, దగ్గుపాటి నాగరాజు, గుంజ రామకృష్ణ, దగ్గుపాటి నరేష్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు 15 మంది కోదాడ తేజ విద్యాలయ విద్యార్థుల ఎంపిక



కోదాడ, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం ఘనంగా న్యూఢిల్లీలో ఆగస్టు 15న జరుపుకుంటున్న 79వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలకు కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు 15 మంది అర్హత సాధించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి మంగళవారం విద్యార్థులు అభినందించి మాట్లాడుతూ భారత రక్షణ శాఖ ప్రతిష్ఠాత్మకంగా జరపతలపెట్టిన భారత స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలను పురస్కరించుకొని 3 అంశాలపై దేశవ్యాప్తంగా జూన్ 15 నుంచి జూలై 31 వరకు 3 క్విజ్‌లు వరుసగా నిర్వహించారని,భారతదేశ నిర్మాణంలో మహిళలపాత్ర, భారతదేశ సరిహద్దుల్లో సైనికుల పాత్ర, జాతీయ భద్రతలో స్వయం స్వావలంబన ఆవిష్కరణలు అనే మూడు అంశాల మీద ఈ క్విజ్ నిర్వహించినట్లు తెలిపారు. మూడు వరుస క్విజ్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని ఎంపిక చేశారని, భారత్ రక్షణ శాఖ ఈ పోటీ ఫలితాలను ఆగస్టు 9న తన వెబ్ సైట్‌లో విడుదల చేసింది అని తెలిపారు. దేశవ్యాప్తంగా 2,15,076 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా రక్షణ శాఖ వారు ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 200 మందిని ఎంపిక చేసి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానాలు పంపినట్లు తెలిపారు కోదాడలోని కొమరబండలో గల తేజ విద్యాలయ విద్యార్థులు ఈ క్విజ్ పోటీలలో 182 మంది పాల్గొన్నారని, వారిలో 15 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి 200 మందిలో స్థానం సంపాదించారని ప్రిన్సిపాల్ ఉస్తేల రమా సోమిరెడ్డి తెలిపారు. ఈ విద్యార్థులు న్యూఢిల్లీలో ఆగస్టు 15న భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడిచే జాతీయ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా విద్యా ర్థుల తల్లిదండ్రులతో కలిసి తిలకించడానికి ప్రత్యేక అర్హత పత్రం సాధించారని ప్రిన్సిపాల్ వివరించారు. సందర్భంగా ఎంపిక విద్యార్థులు అభినందించారు.

## ఎస్సైని కలిసిన యాదవ సంఘం సభ్యులు

కనగల్,మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా బాద్యతలు చేపట్టిన కనగల్ ఎస్సై రాజీవ్‌రెడ్డిని కనగల్ మండల యాదవ సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపుర్వకంగా కలిసారు.సంఘం సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుత వాతవరణంలో మెరుగైన సేవలను మండల ప్రజలకు అందివ్వాలని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య,సంఘం సభ్యులు జెట్టి శ్యాం,మేకల కొండల్,నూనే సైదులు,సోనగోని రమేష్,మండలి పరమేష్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిలో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యం కావాలి

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కింది స్థాయి నుండి పై స్థాయి వరకు రాజకీయాలలో ఉండే ప్రతి నాయకుడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోనీ అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు కడుపు తరుక్కుపోతుందనీ అవేదన వ్యక్తం చేశారు.మన గ్రామం, మన మండలం, మన నియోజకవర్గం మనమందరం అభివృద్ధిలో పాలు పంచుకోవాలనే ఆలోచనకు అంకురార్పణ చేశారు.43 క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి, 17 రెసిడెన్షియల్ వసతి గృహాల అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కమిటీలు వేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఒకటే చేస్తే సరిపోదని నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామం కావాలన్నారు. అభివృద్ధి కోసం ఎలా నిధులు సమీకరించాలనే దానిపై చర్చించారు. నా మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో నిధులు కేటాయిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానన్నారు. మర్రిగూడలోని కస్తూరిబా బాలిక పాఠశాలలో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్, అదనపు బాత్రూంలు టాయిలెట్స్, నూతన డ్రైనేజీ సిస్టం లాంటి మౌలిక వసతులను కల్పిస్తున్నాననీ తెలిపారు. సంపాదన ఎక్కువగా ఉన్న నాయకులు కూడా తమ వంతుగా నిధులు ఇచ్చి అభివృద్ధిలో పాలుపంచుకోవాలనీ కోరారు. నియోజకవర్గ అభివృద్ధిపై నాయకుల అభిప్రాయాలు ఆలోచనలు సూచనలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో నియోజకవర్గ అభివృద్ధిలో పాల్పంచుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా రాబోయే 72 గంటల్లో అధిక వర్షపాతం కురిసే అవకాశం

(మొదటిపేజీ తరువాయి)

ముందే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకుగాను ఆ జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మందులు, చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా పోలీస్ క్షేత్రస్థాయిలో పనిచేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఎఫ్ఎం రేడియో ద్వారా అలెర్ట్ లు ఇవ్వాలని, టీవీ, మీడియా ద్వారా సమన్వయం చేసుకోవాలన్నారు. ఎవరైనా ప్రజలను భయపెట్టే తప్పుడు వార్తలు రాస్తే తగు చర్య తీసుకునే విధంగా ఉండాలని, అంతేకాక సరైన సమాచారం ఎప్పటికప్పుడు మీడియాకు అందించేలా చూడాలని సమాచార శాఖను ఆదేశించారు. నీటిపారుదల శాఖ ఆయా ప్రాజెక్టుల వద్ద ఇరిగేషన్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో సమాచారం ఇవ్వాలన్నారు. సాధ్యమైనంతవరకు ప్రజలు భారీ వర్షాలలో ఇండ్ల నుండి బయటికి రాకుండా ఉండాలని కోరారు. అవసరమైతే పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే విధంగా విద్యాశాఖ తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఐటీ ఉద్యోగులు ఇళ్ల నుండే పని చేసే విధంగా చూడాలన్నారు. ఎన్టీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేసి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎయిర్ లిఫ్టింగ్ కు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల కాజ్ వేల వద్ద ప్రమాదాలు జరగకుండా హోంగార్డులను, బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు .పొంగి ప్రవహించే వాగులు, వంకలులో లెవెల్ బ్రిడ్జిల వద్ద ఎవరు దాటే ప్రయత్నం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. తెగడానికి ఆస్కారం ఉన్న చెరువులు, కుంటలను ముందే గుర్తించి తక్షణమే వాటిని పటిష్టం చేయాలని తెలిపారు. కుండపోతగా కురిసే వర్షాన్ని సైతం తట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రానున్న 48 గంటలు, 72 గంటలు, అలాగే ఈ నెల 18వ తేదీ వరకు వివిధ జిల్లాల్లో కురిసేందుకు అవకాశం ఉన్న వర్షపాతం, వాతావరణ శాఖ హెచ్చరికలను వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, డిజిపి జితేందర్, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ అమిత్, దేవరకొండ ఏసిపి మౌనిక, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఆర్థిక నిర్బంధంలో... గ్రామపంచాయతీలు

(మొదటిపేజీ తరువాయి)

ఆరు లక్షల వరకు అప్పులు తెచ్చి గ్రామాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. మోటార్ల రిపేరు నుండి ట్రాక్టర్ల డీజిల్, పైపులైన్ల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్, వీధిలైట్లు తదితర పనులకు అప్పులు చేసి కార్యదర్శులు పనులు చేపిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు తమను పట్టించుకోవడంలేదని కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. పని భారం ఒత్తిడితో పాటు అప్పులు చేసి గ్రామపంచాయతీలకు డబ్బులు ఖర్చు చేయడంతో వారు మనోవేదనకు గురవుతున్నట్లు పేర్కొంటున్నారు. జిల్లాలో 844 గ్రామపంచా యతీలకు గాను సుమారు 810 మంది కార్యదర్శులు పనిచేస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. గ్రామ పంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని స్పష్టంగా అర్థం అవుతుంది దీనికి కారణం. సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు గడిచినప్పటికీ పంచాయతీ ఎన్నికలు రాలేదు రాష్ట్ర ప్రభుత్వ నిధులు గ్రామపంచాయతీకి రాలేదు. గ్రామపంచాయతీ అభివృద్ధి చెందడం ఎలా సాధ్యపడుతుంది. గ్రామపంచాయతీ మెయింటెనెన్స్ ఏ విధంగా అవుతుంది అనే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు వెన్నెముకగా నిలుస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులను ఎవరైనా అభినందించాల్సిందే. అప్పులు చేస్తూ గ్రామపంచాయతీ ఆర్థిక భారాన్ని భుజాన మోస్తూ అన్ని శాఖల పనులను చేస్తూ ఎంతో ఇబ్బందులకు గురవుతున్న ఉన్నత స్థాయి అధికారులు మాత్రం వారిని పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో నిధులు లేకపోవడంతో పారిశుధ్యం పనులు పూర్తిగా నిలిచిపోయి దీని ప్రభావం గ్రామాలలో దోమలు అధికంగా వ్యాపించి ప్రజల ఆరోగ్యలపై ప్రభావం చూపుతున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామ పంచాయతీకి ఒక్క రూపాయి కూడా కేటాయించిన దాఖలాలు లేవని స్థానిక పంచాయతీ ఎన్నికలు జరిగినది కేంద్ర ప్రభుత్వా నిధులు గ్రామపంచా యతీకి చేరదని దీనికి కారణం స్థానిక ఎన్నికలు జరగకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని ప్రజలు అంటున్నారు. కార్యదర్శులు ఆర్థిక భారం మోయలేక తెచ్చిన డబ్బులకు మిత్తిలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న పారిశుద్ధ్యంలో గ్రామ పంచాయతీలు వెనుకబడి ఉన్నా యి. జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 12,778 గ్రామపంచాయతీలు ఆర్థిక నిర్బంధంలో కూరుకుపోయి అభివృద్ధి కొంటుపడినట్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరపడంలో పూర్తిగా విఫలమైందని పలువురు విమ ర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి కార్యదర్శులను కాపాడాలని ఆ సంఘం నాయకులు పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వరద లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

(మొదటిపేజీ తరువాయి)

తాగునీటిని అవసరాలకు నీరు సరఫరా చేస్తామని ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు. మిషన్ భగీరథ పైపులు పరిశుభ్రం చేసి పరీక్షించిన తర్వాతనే ప్రజలకు తాగునీరు అందించాలని అప్పతి వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తొండ గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని అలాగే 5 రోజుల పాటు గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి ఇంటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఇంటి గోడలకు విద్యుత్ షాక్ రాకుండా చూడాలని సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేయాలని చెరువుల కట్టలను పరిశీలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తిరిగి వర్షాలు వస్తే వరద ప్రభావిత ముంపు ప్రాంతాల ప్రజలకు సహాయక శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌ని ఆదేశించారు. దేవరకొండ రియాన్ అనే విద్యార్థిని పాఠశాలకు ఎందుకు వెళ్లలేదు, ఏ పాఠశాలలో, ఏ తరగతి చదువుతున్నావు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఓ లాజర్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, ఎంపిఓ భీంసింగ్, పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, ఆర్ఐలు సుజిత్, జార్జిరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

## బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీ గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు రావల్సిన స్కాలర్ షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పచ్చి మట్ల వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫల మైందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న నేటికి విద్యాశాఖకు మంత్రిని నియమించలేదని దాంతో విద్యార్థుల సమస్యలు పరిష్కరించే నాథుడే లేడని ఆవేధన వ్యక్తం చేశారు.నిరుపేద విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి వెంటనే పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల స్కాలర్ షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అక్రమ అరెస్టులు దురదృష్టకరం

## – బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమ అరెస్టులు దురదృష్టకరం అని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లోని పెద్దమ్మగుడి దగ్గర కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపు మేరకు మునుగోడు నుండి బిజెపి నాయకులు బయలుదేరుతున్నారు అనే సమాచారంతో ముందస్తుగా బిజెపి ముఖ్య నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపు మేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమనీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛలేదనీ ఆరోపించారు.అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు,పెర్లుమాండ్ల రాము తదితరులులు ఉన్నారు.

**NAME CHANGE**

SHOBHA W/o KONTHAM RAMREDDY, ఇంటి నెంబర్ 2-124/A, గ్రామం శివారెడ్డిగూడెం, మండలం భూదాన్ పోచంపల్లి, జిల్లా యాదాద్రి భువనగిరి -508284 అనే నా ఆధార్ కార్డులో ఉన్న నా పేరును వివాహ్ అనంతరం KONTHAM SATHVIKA REDDY, W/o KONTHAM RAMREDDYగా పేరు మార్చుకోబడినది. నా పేరు మార్పుపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో 9640319198 ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

సూర్య www.suryaa.com



# కార్మికుల సంక్షేమమే ప్రధానం : డైరెక్టర్ దుర్గాప్రసాద్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తమకు కంపెనీ కార్మికుల సంక్షేమమే ప్రధానమని వారి సంక్షేమం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ఎక్స్లోజిట్ కంపెనీ డైరెక్టర్ ఆపరేషన్ దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం తెల్లవారు జామున కంపెనీలో జరిగిన ఓ ప్రమాదంలో సదానందం అనే కార్మికుడు మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ కార్మికుల సంక్షేమానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇటీవల తరచుగా ఇలాంటి సంఘటనలు జరగడం దుర దృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకముందు ఇటు వంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కంపెనీలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని కంపెనీ కార్మికు లకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. అయినప్పటికీ అప్పుడప్పుడు పలు కారణాలవల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవించడం బాధాకరమని తాము తీవ్రంగా ఆవేదన చెందుతున్నామని అన్నారు. ఇటువంటి సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి. అనేదాని పై కంపెనీ కార్మిక సంఘాల నాయకులు, పెద్దలు, అనుభవజ్ఞులతో అధికారులతో ఒక కమిటీని వేసి చర్చిస్తామని తెలిపారు. మునుముందు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని అన్నారు. అదేవిధంగా ప్రమాదాలలో గాయపడిన కార్మికుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి పూర్తి భరోసాను అందిస్తున్న అని తెలిపారు. కంపెనీ కార్మికులకు ఎప్పటికప్పుడు తమ విధులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా వ్యవహరించాలని దానిపై తగిన సూచనలు శిక్షణ అందిస్తున్న మన తెలిపారు. కార్మికులు సంక్షేమమే తమకు ముఖ్యమని వారి సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఆయన వెంట కంపెనీ అధికారులు పాండు, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ప్రీమియర్ కంపెనీలో ప్రమాదం కార్మికుడి మృతి**

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ప్లోసిస్ కంపెనీలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో కంపెనీ కార్మికుడు సదానందం మృతి చెందినట్లు ప్రీమియర్ కంపెనీ యజమాన్యం తెలిపింది. వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 20 ఏళ్ల క్రితం గోదావరి ఖని నుండి బదిలీపై ప్రీమియర్ కంపెనీకి వచ్చిన సదానందం అనే కార్మికుడు కంపెనీలో పని చేస్తున్నారు. ఆయన తన విధుల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామున ప్లాంట్ బయట స్టీమ్ పైపు ఓపెన్ చేసే క్రమంలో ప్రమాదం బారిన పడినట్లు కంపెనీ యజమాన్యం తెలిపింది. స్టీమ్ పై పగిలి కార్మికుడి తలకు బలంగా తగలడంతో కార్మికుడు గాయాల పాలయ్యారు. ఆయనను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు యజమాన్యం తెలిపింది. కార్మికుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని పలు కార్మిక సంఘాలు వివిధ పార్టీలు డిమాండ్ చేశాయి.

# టైర్ కంపనీల పై చర్యలు తీసుకోండి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని రంగాపూర్,పర్వతాపూర్ గ్రామ పరిధిలో టైర్ కంపనీలు పొల్యూషన్ వెదజల్లుతున్నాయని భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బైసు రాజేష్ పైలెట్ అన్నారు. మండల కేంద్రంలో తహాశీల్దారు కార్యలయంలో కంపనీ వెదజల్లే పొల్యూషన్ పై వనతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో టైర్ కంపనీలు వెదజల్లే పొగ కారణంగా పంట పొలాలు , పర్యావరణం తీవ్రంగా కలుషితమౌతుందన్నారు. పొగ కారణంగా ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడి శ్వాస సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ఇండస్ట్రీయల్ ఏరియాలలో ఏర్పాటు చేయవలసిన కంపనీలు పంట పొలాల మధ్య స్థాపించడం చట్టవిరుద్ధమన్నారు. అధికారులు తక్షణం స్పందించి విషపూరితమైన టైర్ కంపనీలను ఈ ప్రాంతంనుండి తొలగించాలన్నారు. ఈ సందర్భంగా ఢిల్లి, హైదరాబాద్ పొల్యూషన్ బోర్డులకు సంబంధిత కంపనీలపై చర్యలు తీసుకోవాలని స్పీడ్‌పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

### మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు

# ప్రధానోపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయం

**- మునుగోడు స్పెషల్ ఆఫీసర్ కె.వెంకయ్య**

**- ఎంపీపీఎస్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెస్ఓ**

**- పాఠశాల వాతావరణం చూసి సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెస్ఓ**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని మునుగోడు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి కే.వెంకయ్య అన్నారు. మంగళవారం ఆయన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, పాఠశాల పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి పల్లెర్ల శ్రీకాంత్, వారి మిత్ర బృందం కలిసి పాఠశాల గోడల పై వేయిస్తున్న బొమ్మలను తిలకించి ఉపాధ్యాయుల పని తీరును కొనియాడారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోనే అత్యదికంగా 206 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా చూసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ ను కోరారు. ఆయన వెంట మునుగోడు మండల అభివృద్ధి అధికారి మేకల విజయ భాస్కర్, మండల పంచాయతీ అధికారి పర్వేజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డిలు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేయాలి




భువనగిరి (యాదగిరిగుట్ట), మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల ఆన్‌లైన్‌లో లేని వారి పేర్లను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి అన్నారు. మంగళవారం సిఐటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా గ్రామాలలో పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్నారని పేర్లు నమోదు చేసుకోకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మల్టీ పర్పస్ విధానమనే పేరుతో ఆన్లైన్లో పేరు లేని వారికి వేతనాలు చెల్లించడం లేదని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు అట్టడుగు వర్గాల సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించిన వారిని పేర్లు లేవనే పేరుతో వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాల్లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం తీశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి సంవత్సరం గడుస్తా పూర్తవుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని వారి సమస్యలు నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని కనీసం ఆన్లైన్లో పేరు లేని వాళ్లకు కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయడం కూడా జరుగుతుంది వెంటనే ఆన్లైన్లో పేరు లేని కార్మికుల పేర్లు నమోదు చేయాలని కనీస వేతనం చెల్లించాలని బకాయిగా ఉన్న వేతనాలు చెల్లించాలని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని ఇతరుల వేధింపులు ఆపాలని ప్రమోషన్లు కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు కల్లూరు మల్లేశం గ్రామపంచాయతీ వర్కర్స్ అయిన ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వందల భిక్షం గడ్డం ఈశ్వర్ నాయకులు యాదగిరి నరసింహ బాబు బాల్రాజ్ రాము వీరస్వామి లక్ష్మీ విజయ బలే పెల్లి సామి స్వామి చంద్రకాంత్ లక్ష్మి నరస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దుర్మార్గం

### మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, అలాంటిది ప్రశ్నిస్తే కేసులు పెట్టడం దుర్మార్గమని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిరుమల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2024 లోకసభ ఎన్నికల్లో ఓట్ల గోల్మాల్ జరిగిందని దీనిపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్నించగా వారిని, వారితోపాటు ప్రియాంక గాంధీ మల్లికార్జున్ ఖర్గే లను అక్రమ అరెస్టు చేయడం దారుణమని ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం కూడా నేరమైందని, ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, అడిగితే అరెస్టులు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యపట్టారు. బీహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై కూడా అనుమానాలు ఉన్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారాని, తప్పు చేయనప్పుడు ఎలక్షన్ కమిషన్‌కు భయం ఎందుకని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తీర్పును దొంగ ఓట్లతో మారుస్తూ గద్దెకి ఎక్కుతున్న బిజెపి పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలందరూ ప్రశ్నించాలని కోరారు. కొత్త ఓటర్ల కోసమే ఫామ్-6 ను ఉపయోగిస్తారని, కానీ తొలిసారి ఓటరు కానీ వృద్ధుల కోసం కూడా పదేపదే ఫామ్ 6 ను వాడుతున్నారని రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చారని, శకున్ రాణి అనే ఓ మహిళ ఓటుకు సంబంధించిన వివరాలను రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్‌కు సమర్పించారని తెలిపారు. జరుగుతున్న తప్పులను పదేపదే ప్రశ్నిస్తున్నారని దురుద్దేశంతో మా నాయకుడిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అరెస్టులను వెనక్కి తీసుకోకపోతే దేశం మొత్తంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ మోసం

## బీఆర్ఎసీ పార్టీ జిల్లా నాయకులు పిట్టల అశోక్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్ల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎసీ పార్టీ జిల్లా నాయకులు పిట్టల అశోక్ అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఢిల్లీలో ధర్నాతో సరిపెట్టుకుందని ఆయన వాపోయారు. ఢిల్లీ ధర్నాలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడంతో ముడిపెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలు దొంగ నాటకాలు ఆడుతున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమృతం శివకుమార్, గుంటిపలి లక్ష్మీనారాయణ, దేవరుప్పల పృద్వీరాజ్, బోయిన కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## ఏఈఓ మురళి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో వివిధ గ్రామాలలో కొత్తగా భూమి పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కోడి మురళి అన్నారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ అనాజిపురం రైతు వేదికలో రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకుంటున్నా రైతుల నుండి వ్యవసాయ విస్తరణ అధికారి కోడి మురళి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. రైతు బీమాలో నామిని మార్పులు, మరియు ఏదైనా మార్పులు చేసుకోవాలన్న, వయసు 18 నుండి 59 సంవత్సరాలు మధ్య ఉన్న రైతులు జూన్ 5వ తారీఖు వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు అర్హులని రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు రైతు బీమా అప్లికేషన్ ఫారం, రైతు పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లు అందజేయాలని కోరారు.

# పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రామాల సర్వతోముక అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. కోదాడ మండలం తొగరాయి, రెడ్లకుంట గ్రామాలలో 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఆమె ప్రారంభించారు. ఇప్పటికే మంత్రి ఉత్తమ సహకారంతో అన్ని గ్రామాలకు ప్రధాన రోడ్ల నిర్మాణం జరుగుతున్నదని, సుమారు 2,000 కోట్లతో అభివృద్ధి పనులు నియోజకవర్గ జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 311 మందికి మంజూరైన 1 కోటి 11 లక్షల 76 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి క్యాప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల అక్రమ అరెస్టులు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ఛలో గాంధీభవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నిరుద్యోగులను మంగళవారం పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థి ఇందిరాల నరేష్ మాట్లాడుతూ పోలీసులు దౌర్జన్యంగా నిరుద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడం పట్ల మండిపడ్డారు. సంవత్సరాల కాలంలో 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని హామిలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో నిరుద్యోగ అభ్యర్థులు శివ,జడ సాయి, శ్రీకాంత్, వినోద్‌లు ఉన్నారు.

# రోడ్డు సేఫ్టీ పై కళాబృందంచే అవగాహన





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశానుసారము, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పరవేక్షణలో ఆర్ ఆర్ రోడ్డు సేఫ్టీ, రూల్స్, రెస్పాన్సిబిలిటీ అనే దాని పై పట్టణములోని లారీ అసోసియేషన్ ఆఫీస్ లో నిర్వహించగా 150 మంది డ్రైవర్స్ పాల్గొన్నారు. నల్గొండ జిల్లా పోలీస్ కళాబృందం వారితో అవగాహన, కళా, రూపాలతో, పాటలద్వారా కార్యక్రమం చేపట్టటం జరిగింది. అదేవిధముగా, హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు గోల్డెన్ అవర్‌లో సీపీర్ ఎలా చేయాలి అనే దాని పై వాలంటీర్ల సహాయముతో హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్ అవగహన కల్పించటం జరిగింది. అనంతరము డ్రైవింగ్ చేసే విధి విధానము పై డ్రైవర్స్ అందరితో ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామీణ వలయాదికారి పి.ఎన్.డి.ప్రసాద్, ఒకటవ పట్టణ ఇన్స్‌పెక్టర్ మోతి రామ్ రెండవ పట్టణ ఇన్స్‌పెక్టర్ సోమ నర్సయ్య, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్, డిటీఆర్‌బి నల్గొండ రాజు, లారి అసోసియేషన్ కార్యదర్శి సురేష్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతముచేసిన సిబ్బందికి, కళాబృందము వారికి, సహకరించిన లారి అసోసియేషన్ వారికీ, డ్రైవర్స్‌కు, డిఎస్పి అభినందనలు తెలిపినారు.

# షీ టీం ఆధ్వర్యంలో అవగాహన

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, షీ టీం అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా నల్గొండ ఎస్పీ ఆదేశానుసారం, సిఐ కరుణాకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆదేశానుసారం ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్, హెచ్.జి రవీందర్, షి టీం అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని, విద్యార్థినిల పట్ల మహిళల పట్ల గౌరవంగా ఉండాలని షీ టీం కోరారు. మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించకూడదని తెలియజేశారు, డ్రగ్స్ గంజాయి లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలు జీవితాలను ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని తెలియజేశారు. కుటుంబంలో ఎవరైనా గంజాయికి గాని బానిస అయితే, వాటి పరిణామాలు ఏ విధంగా ఉంటాయో వివరించాలని విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులను మహిళా ఉపాధ్యాయులను గౌరవించాలని కోరారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా నేటి యుగంలో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళీ యాదవ్ ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్, ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధన లక్ష్మీ, అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య,జానయ్య లక్ష్మయ్య, స్వామి, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. కాగా సోమవారం రాత్రి భారీగా కురిసిన వర్షానికి మండల పరిధిలోని గుండ్ల సింగారం వద్దగల సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై గల బ్రిడ్జి పైనుండి నీరు పొంగిపొరలడంతో ప్రయాణికులకు ఆటంకం కలిగింది. మండల అధికారులు అక్కడికి చేరుకొని వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రవహిస్తున్న వరద దగ్గరకు, మట్టితో కట్టిన పాత ఇండ్ల వద్దకు, వరదలో చేపలు పట్టడానికి ప్రజలు వెళ్లవద్దని, వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని,భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్సై నాగరాజు, ఆర్ఐ,



పంచాయతీ కార్యదర్శి శర్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన ప్రగతి పదంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ





హాలియా, మేజర్‌న్యూస్ : మంగళవారం ప్రజా పాలన ప్రగతి పదంలో భాగంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణ కేంద్రంలో"శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్స్"నందు రెవెన్యూ అధికారులు నిర్వహించినటువంటి"ప్రజాపాలన ప్రగతి బాట"లో భాగంగా నూతన రేషన్ కార్డులను(ఆహార భద్రత పత్రాలను) లబ్ధిదారులకు అందజేశారు. రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించి, లబ్ధిదారులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనం చేసిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్‌నాయక్, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, యువ నాయకులు రాజా రమేష్ యాదవ్, ఎస్సీ యూత్ నాయకులు యేసు రాజు, ఎమ్మార్వో శాంతి లాల్, ఆర్ఐ నవీన్ మిత్ర కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్గిడి సంపత్ కుటుంబానికి అండగా తెలంగాణ కురుమ సంఘం

### లక్ష రూపాయల సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎగ్గిడి సంపత్ కురుమ అనే గొర్రెల కాపరి యొక్క వంద గొర్రెలు కుక్కల దాడి వల్ల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేశం, మంగళవారం కురుమ సంఘం సభ్యుల సమక్షంలో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకొని ఓదార్చి, వీరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయన్నీ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా విషయాన్ని తెలిపి, ప్రభుత్వం నుండి సహాయం అంతే విధంగా చేయాలన్నారు.



# అంతర్గత డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలి

### – ఈ వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
### – విలేకరుల సమావేశంలో డబ్బికార్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అంతర్గత డ్రైనేజీ పనులను, వాటర్ సప్లై పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలలో సుమారు 1200 కోట్లతో అంత ర్గత డ్రైనేజీ వాటర్ సప్లై పనులను సంవత్సర క్రితం ప్రారంభించారని ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అంతర్గత డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తోవ్వారని అలాగే వదిలేయడం వల్ల గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందు లు పడుతున్నారన్నారు. మ్యాన్ హోల్లు రోడ్లపై అడ్డంగా ఉన్నాయని దాని కారణం గా వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని పేర్కొన్నారు. వాటర్ పైప్‌లైన్‌ల కోసం తవ్వి వదిలేసారని వెంటనే వాటిని పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుత వర్షాకా లం నడుస్తున్నందున విష జ్వరాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పాగింగ్ చేయాలని సూచించారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, చారి, వాడపల్లి రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. మంగ ళవారం స్థానిక స్పందన జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని భారతదేశంలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడ్డ తొలి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ తరువాత అనేక ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు ఆత్మబలిదానం చేశారని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించి విశాఖ ఉక్కు సాధనలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ఆత్మబలిదానం వలన సాధించబడ్డదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలలో మధ్యాహ్నే భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. నాలుగుకోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిలకరాజు ను, పట్టణ అధ్యక్షులు పరికె భరత్, దళిత నాయకులు యేసుమళ్ల సతీష్, తులసి,అభ్యాస్, సాయి, రఘు, సందీప్, యశ్విత, రూప, మైథిలి,తేజశ్రీ పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకం



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్‌ః బిజెపి ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకమని సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినంతరం తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్దంగా సంక్రమించాల్సిన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం ద్వారా స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో, ఉపాధిలో బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు ఐక్య ఉద్యమాలు చేస్తామని, పోరాటాల ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని అందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షం తీసుకుని పోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుండు సైదులు, బత్తుల సైదులు, బావని ఆదినారాయణ, కె.నరసింహారావు, మంజుల,శంకర్,నరేష్, శంభయ్య, స్వామి పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరకు రావాలని మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః ఈ నెల 17,18,21 తేదీలలో పట్టణంలో జరిగే ముత్యాలమ్మ జాతరకు రావాలని మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ముత్యాలమ్మ జాతర నిర్వాహణ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు.ముత్యాలమ్మ జాతరకు తప్పక వస్తానని జాతర క మిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తండు ప్రసాద్, కంచర్ల అరవిందరెడ్డి, వేముల నర్సయ్య, బెల్లంకొండ అమర్, పశ్య శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి రాము, పేరం నరసింహా, చింతకాయల శేఖర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

### ప్రాథమిక పాఠశాలను సందర్శించిన గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం మేజర్ న్యూస్‌ః మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులను కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ కోరారు. పుట్టపాక ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 210 మంది విద్యార్థులకు కేవలం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలకు ఒక విద్యా వాలంటరీను నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు. భవిష్యత్తులో కూడా పుట్టపాక ప్రాథమిక పాఠశాలకు ఎలాంటి సహాయం కావాలన్న చేస్తానని విద్యార్థుల కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరయ్య, గ్రామ పెద్దలు దోంతగాని పెద్దులు, దోంతగాని అమరేందర్, పిట్ట రాములు, గాజుల మహేష్, జోకు మహేష్, బోయిని మల్లేష్, ఈదుల విక్రమ్, పంకేర్ల వికాస్, ముంత సాయి, శ్రీశైలం, గాజుల సిద్దు, రాచకోండ గిరిబాబు, ఉపాధ్యాయులు అంతటి శ్రీను, విమల, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ కంఠ భూమిలో ఉన్న ఆటస్థలాన్ని

# గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉంచి అభివృద్ధి చేయాలి

### ఆటస్థలంలో చట్ట విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలను నిలిపివేయాలి

### సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్

బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని గ్రామ కంఠ భూమిలో ఉన్న ఏకైక ఆటస్థలాన్ని గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉంచి క్రీడా, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల కోసం అభివృద్ధి చేయాలని, ఆటస్థంలో చట్ట విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలను నిలిపివేయాలని సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ గ్రామ ప్రజలతో కలిసి సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ మండలకేంద్రంలో సుమారు 50 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ ఆధీనంలో ఒకే ఒక్క ఆటస్థలం ఉందని ఈభూమిని గతంలో ఓ దాత ప్రజా వినియోగం,ఆటల కోసం గ్రామపంచాయతీకి దానం చేయగా అప్పటి నుండి మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీల ప్రజలు కలిసి ఈ ప్రాంగణంలో అన్ని రకాల క్రీడా పోటీలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలతో పాటు వివాహాలు, శుభకార్యాలు, బతుకమ్మ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తు వచ్చారని తెలిపారు. అంతే కాదు కాలక్రమేణ ప్రభుత్వం బాలుర హాస్టల్, పోలీస్ క్వార్టర్స్, ఎంఈఓ కార్యాలయం,మిని ఫంక్షన్ హాల్ వంటి నిర్మాణాలు చేయడం జరిగిందని ఇప్పుడు ఆ భవనాలు వినియోగం లేకుండా శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే కూల్చి వేసి నూతన నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామ కంఠ ఆటస్థలంలో అక్రమంగా ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాలు గాని కొత్త



భవన నిర్మాణాలు చేపట్టరాదని గతంలో గ్రామ ప్రజల ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఆట స్థలంలో ఎటువంటి ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు ఈ భూమిని వినియోగించకుండా రక్షణ కల్పించాలని ఈ స్థలంలో ఎంఈఓ చట్ట విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలను వెంటనే ఆపివేసి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంజాల సదానంద్ గౌడ్,సామ మల్లారెడ్డి, టంటం గణేష్,బింగి చంద్రశేఖర్ యాదవ్,మహిళలు మమత,చంద్రకళ, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నాం అని


# ప్రామిస్ చేసినప్పుడు తెలియదా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దు
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం
- నూతన గ్రామ పంచాయతీ ద్వారా తక్షణమే సమస్యలు పరిష్కారం
- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




మునుగోడు, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నాం అని మునుగోడు ఎంఎల్ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని ఎలగలగూడెంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనం కీలకం అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సదుపాయాలను కల్పించమన్నారు. ప్రజా ప్రభుత్వం గ్రామ స్థాయిలో పరిపాలన బలోపేతానికి కట్టుబడి ఉందని తెలిపారు. మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టేనని స్పష్టం చేశారు. నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరారు. మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దనీ ప్రభుత్వానికి సూచించారు. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందన్నారు. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్నానని ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజక వర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉందన్నారు. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవనం ద్వారా గ్రామస్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు వీలవుతుందని, ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మ డి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకన్న, గ్రామం తాజా మాజీ సర్పంచ్ సురిగి చలపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, నాయకులు అనంత లింగస్వామి, మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు జాల వెంకటేశ్వర్లు, జక్కలి శ్రీను యాదవ్, తీర్పారి ఆంజనేయులు, ఈదులకంటి కైలాస్, మాదగోని రుషికేశ్ గౌడ్, తీర్పారి వెంకటే శ్వర్లు, అనంత లింగస్వామి, ఎండి అన్వర్, బండారు శంకర్, నకిరికంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 15,48,666.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. కొల్లూరు గ్రామంలో సీసీ రోడ్ల పనులకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, శంకుస్థాపన చేసి, రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# పార్లమెంట్‌లో చట్టం చేసేవరకు పోరాటం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్‌లో చట్టం చేసేవరకు పోరాటాలు తప్పవని సిపిఎం పట్టణ ఆకర్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్‌లో చట్టం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినంతరం తహసీల్ధార్ నాగార్జునరెడ్డికి వినతపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణన అనంతరం 56 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపితే బిజెపి ప్రభుత్వం చట్టం చేయకుండా వక్రభాష్యాలు చెబుతుందన్నారు. బిజెపి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని,బీసీ బిల్లును అడ్డుకుని బీసీలకు తీవ్రద్రోహం చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లు దేశమంతా అమలు చేయాల్సింది పోయి రిజర్వేషన్లు అమలుకు ముందుకు వచ్చిన తెలంగాణ ప్రభుత్వం బిల్లును అడ్డుకోవడం సరైయనది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒంటరిగా కాకుండా అఖిల పక్షాలను ఢిల్లీకి తీసుకవెళ్లి ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో హుస్సేన్, శ్రీను, యోనా, వీర మల్లు,సోమయ్య,మురళి,లింగమ్మ, వీరబాబు,నరేష్, మల్లయ్య,పర్వతాలు పాల్గొన్నారు.